# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురు వారం 20, సెప్టెంబర్, 2012

పదిహేడవ సమావేశము, సంపుటము I, నంబరు. 3

నందననామ సం. నిజ భాద్రపద శు. 5

**THUSDAY, THE 20TH SEPTEMBER, 2012**

**SEVEENTEENTH SESSION, VOLUME I, NO.3**

**29 TH BHADRA, 1934 S.E.**

*****


శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయరాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |

| | | |
|---|---|---|
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## గురువారం 20, సెప్టెంబర్, 2012

## అధికార నివేదిక

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.
3. రాష్ట్రంలో రెండవ పెద్ద నౌకాశ్రయం ఏర్పాటు గురించి 70వ నియమం క్రింద అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట.
4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.
5. సాధారణ చర్చ.

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

## గురువారం 20, సెప్టెంబర్, 2012

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

(సభ్యులు సర్వశ్రీ చేరుపల్లి సీతారాములు, జల్లి విల్సన్, నారదాసు లక్ష్మణరావు "పెంచిన డీజల్ ధరలను తగ్గించాలి, గ్యాస్ సిలిండర్ల పరిమితిని ఎత్తివేయాలి " అనే ప్లకార్డులను ప్రదర్శించసాగారు. సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ పి.జె.చంద్రశేఖరరావు తదితరులు " డీజల్ రేట్లు తగ్గించాలి, సిలిండర్లపై ఆంక్షలను ఎత్తివేయాలి, చిల్లర వర్తకంలో విదేశీ పెట్టుబడులను రద్దు చేయాలి" అని సభలో నినాదాలను చేయసాగారు.)

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

MR.CHAIRMAN: Today, I have received five Adjournment Motion Notices.

The First Adjournment Motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu & Others regarding need to discuss about the Bharath Band organized today in protest of introduction of FDIs in the country and price hike of diesel and LPG, has been disallowed.

The Second Adjournment Motion notice given by Sri Jalli Wilson Garu & Others regarding need to discuss about the Bharat Bandh in protest against allowing FDIs in the retail sector and hike in petroleum products, has been disallowed.

The Third Adjournment Motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about hike in diesel prices, limitation of subsidy on gas cylinders and introduction of FDI, has been disallowed.

The Fourth Adjournment Motion notice given by Sri Syed Altaf Hyder Razvi Garu and others regarding need to discuss the introduction of Sub-Plan for the Minorities (Minority Sub-Plan) on the lines of Scheduled Castes Sub-Plan (SCSP) and Tribal Sub-Plan (TSP) in the State, has been disallowed and the Member is advised to put forth his petition under Rule 70.

The Fifth Adjournment Motion notice given by Sri M.V.S. Sarma Garu regarding need to discuss about the permission to FDI in retail trade and increase in the prices of diesel and imposing restrictions on supply of cooking gas by the Central Government, has also been disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, విదేశీ పెట్టుబడులను స్వదేశంలోని రిటైల్ మార్కెట్ నిమిత్తం ప్రవేశపెట్టేటటువంటి కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, డీజల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగినందుకు నిరసనగా నేడు అన్ని రాజకీయపార్టీలు దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి.

MR. CHAIRMAN: It was already disallowed on Monday. You can't repeat the same thing in the same Session.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానికసంస్థలు) : అధ్యక్షా, వాయిదా తీర్మానం ఎందుకు అనుమతించాలో చెబుతున్నాను. నేడు భారత్ బంద్. ఆ రోజు అయిపోవడంతో ఆ విషయాన్ని అందుకే నిన్నకూడా మేము ప్రస్తావించలేదు. కానీ, నేడు దేశమంతా నిరసన ప్రకటిస్తున్నారు. యు.పి.ఎ.కి అనుసంధానంగా ఉన్న రాజకీయ పార్టీలు కూడా నేడు బంద్ చేయడం జరుగుతోంది. ముఖ్యంగా, చిల్లర వ్యాపారం చేసుకునే వర్తకుల బ్రతుకు తెరువు పూర్తిగా పోయే పరిస్థితి నేడు దేశంలో ఏర్పడింది. దీనిపై గతంలో మేము వాయిదా తీర్మానం కూడా యివ్వలేదు. ఎఫ్.డి.ఐ.ని దేశంలో ప్రవేశపెట్టడం వల్ల చిల్లర వ్యాపారస్తులు పూర్తిగా దెబ్బతిని వారి జీవనాధారం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి దానిని మేము వ్యతిరేకిస్తున్నాము. డీజల్ ధరలు కూడా విపరీతంగా పెరగడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 27 పర్యాయాలు డీజల్ ధరలను పెంచడం జరిగింది. ఎల్.పి.జి. ధరలు విపరీతంగా పెంచడం వల్ల 1.60 కోట్ల కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. 6 సిలిండర్లు దాటిన తర్వాత ఒక సిలిండర్‌కు రూ. 700 లు పైగా చెల్లించడమనే విధానం సాధారణ మధ్యతరగతి కుటుంబీకులు కూడా భరించలేని పరిస్థితి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఆయిల్ కంపెనీలు నష్టాలలో నడుస్తున్నాయని వారు చెప్పడం జరుగుతోంది. మా దృష్టికి వచ్చిన గణాంకాల ప్రకారం, ఆ కంపెనీలు నష్టాలలో లేవు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సంస్థ గత సంవత్సరంలో రూ. 3,962 కోట్లు లాభాలను ఆర్జిస్తే, ప్రస్తుత సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి మొదటి త్రైమాసికానికి రూ. 12,760 కోట్లు లాభాలను ఆర్జించింది. అదే విధంగా, భారత్ పెట్రోలియం సంస్థ గత ఏడాది రూ. 935 కోట్లు లాభాలను ఆర్జిస్తే, ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో రూ. 3,962 కోట్లు లాభాలను ఆర్జించడం జరిగింది. ఈ కంపెనీలు

నష్టపోయే పరిస్థితి ఏమీ లేదు. ఆ కంపెనీలు లాభాలలోనే నడుస్తున్నాయి. సబ్సీడీల క్రింద రూ. 5 లక్షల కోట్లును నేడు కార్పోరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం యిస్తోంది.

MR. CHAIRMAN: There is a point. Once discussion is allowed, they will have a right to reply.

శ్రీ దాడి విరభద్రరావు : అధ్యక్షా, మేము రిప్లై యివ్వమనే కోరుతున్నాము.

MR. CHAIRMAN: We are not going into the merits and demerits of the case.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, పెంచిన ధరలన్నింటినీ తగ్గించాలని ఈ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేయాలనేది మా డిమాండు. రెండవ డిమాండు, 22.5 శాతం పన్నులు మనం విధిస్తున్నాము. అదే విధంగా, గ్యాస్‌పై 5 శాతం పన్నులను విధించడం జరుగుతుంది. ఆ పన్నులను విత్‌డ్రా చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ రెండు తీర్మానాలను ప్రతిపాదన చేస్తున్నాము. అందుచేత, సభలో క్వొశ్చన్ అవర్‌ని వాయిదా వేసి, ఈ రెండు తీర్మానాలను సభలో ప్రవేశపెట్టవలసిందిగా మేము ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

MR. CHAIRMAN: No discussion on this.

ఉ.10း10,

శ్రీ దానం నాగేందర్ (ఖైరతాబాద్) ః అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరల మీద ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. కానీ తీర్మానం పెట్టాలని, మీ ద్వారా ఇన్‌సిస్ట్ చేయడమనేది కరెక్ట్ కాదు. ఎందుకంటే, వారి అభిప్రాయాలు వారు చెప్పవచ్చు. That is their fundamental right. They can always protest, వారు చెప్పాల్సినది వారు చెప్పుకోవచ్చు. ఈరోజు ఇక్కడ ఉన్న ప్రధానమైన అజెండాను ప్రక్కన పెట్టమని చెప్పడం ధర్మం కాదు. కేంద్ర ప్రభుత్వం అక్కడ ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని చేసి ఉండవచ్చు. ఎన్‌డిఏ వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు 9, 10 సార్లు ధరలు పెంచిన సంగతి ఈ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలకు తెలియంది కాదు. అప్పుడు వారు మొసలి కన్నీరు కార్చి ఈరోజు ఈ రకంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. కాబట్టి దీని పైన ఎలాంటి చర్చకు అనుమతి ఇవ్వవద్దని నేను కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః ఎఫ్‌డిఐ మన రాష్ట్ర ప్రభుత్వ విధానం. ఎఫ్‌డిఐ మన రాష్ట్ర ప్రభుత్వం మార్చుకోవచ్చు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (అసెంబ్లీ) ః ఎఫ్‌డిఐను ఆమోదించడానికి, తిరస్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి స్వేచ్ఛ ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎఫ్‌డిఐ తీర్మానాన్ని ఆమోదించడం లేదనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియపరచాలని కోరుతున్నాను. అంతేకాకుండా అయిదు కోట్ల కుటుంబాలను రోడ్లపాలు చేసే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, మన రాష్ట్రంలో ఎఫ్‌డిఐకి సంబంధించినంత వరకు వాటిని అనుమతించ కుండా తీర్మానం చేయాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఈరోజు నేను. పెంచిన డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని, గ్యాస్ సిలిండర్‌లపై రాయితీ పరిమితులను ఎత్తివేయాలని, చిల్లర వర్తకంలోకి ఎఫ్‌డిఐలను అనుమతించరాదని వాయిదా తీర్మానం ఇవ్వడం జరిగింది. దేశానికి తీవ్రమైన నష్టం కలిగించే చర్యలు తీసుకున్నారు. ప్రశ్నోత్తరాల సమయాన్ని కుదించి ఈ అంశాన్ని చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం ) ః ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరపున వాయిదా తీర్మానాన్ని ఇచ్చిన దానికి కారణమేమంటే, పెంచిన డీజిల్ ధరలపై ఈరోజు దేశమంతటా నిరసన, బంద్ జరుగుతోంది. ప్రజలందరూ తిరస్కరిస్తున్నారు. ప్రభుత్వ భాగస్వామ్య పక్షాలు కూడా తిరస్కరిస్తున్నాయి. కానీ ఇది అర్జెంట్ ఎజెండా కాదు. ఇంతకన్నా ముఖ్యమైన ఎజెండా ఉందని గౌరవ మంత్రి గారు చెప్పడం చాలా శోచనీయమైన విషయం. ఇంతకన్నా అర్జెంటు ఇంకో విషయం లేదు. ఈరోజు ప్రజలందరు ఇబ్బంది పడుతున్నప్పుడు దానిని పట్టించుకోకుండా వేరే ఎజెండా ఉందని చెప్పడమంటే, ప్రభుత్వానికి వేరే ఎజెండా ఉందేమో. కానీ ప్రజలకు మాత్రం ఈరోజు ఇదే ఎజెండా. దీనిని తేల్చకుండా సభ ముందుకు సాగ కూడదనేది మా ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఎమ్మెల్సీల స్పష్టమైన అభిప్రాయం.

(ఈ దశలో టి.డి.పి. పార్టీకి చెందిన సభ్యులు సర్వశ్రీ పొగాకు యాదగిరి, బి. వెంకటేశ్వర్లు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి "పెంచిన డీజిల్ ధరలను వెంటనే ... తగ్గించాలి.. వంటగ్యాస్ పైన పరిమితిని.. ఎత్తి వేయాలి.. అంటూ నినాదాలను చేస్తూ పోడియం వద్దకు చేరుకున్నారు)

శ్రీ దానం నాగేందర్ ః ప్రతిపక్ష సభ్యులు చెప్పిన దానిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇంతకంటే ప్రధానమైన ఎజెండా అని చెప్పలేదు. నేను ఏమి చెప్పానంటే ప్రభుత్వం అప్పటికప్పుడు కావాల్సిన విషయాలు దాని విధివిధానాలు గానీ, దాని మెరిట్స్ డీమెరిట్స్‌కి సంబంధించి ఇప్పటికే ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నారు. కానీ మీరు ప్రభుత్వం మీద ఈ రకంగా ఒత్తిడి తేవడం కరెక్ట్ కాదని చెప్పాను.

అదే విధంగా ఎజెండా ఇది ప్రధానము అది ప్రధానమని చెప్పలేదు. ఎజెండాను మీరు ప్రక్కకు పెట్టమని కోరడం కరెక్ట్ కాదని చెప్పాను.

(తీవ్ర అంతరాయం)

MR. CHAIRMAN: Now, the House is adjourned for 20 minutes.

(Then, the House adjourned at 10.15 a.m.)

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

ఉ.11.40

(THE HOUSE REASSEMBLED AT 11.42 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: Item No. I of the Agenda. All the questions are deemed to have been answered.

**REMOVAL OF TREES IN HYDERABAD CITY BY H.M.D.A.**

LCQ No.6566 (21)

Sri Kanukula Janardhan Reddy, MLC

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that number of trees were cutoff for construction of the Outer Ring Road in Hyderabad by HMDA;

b) Whether it is also a fact that the HMDA has not followed the system of Translocation of trees; and

c) If so, the action taken in this regard?

ANSWER

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT: (SRI M. MAHEEDHAR REDDY)

a) Yes Sir. 13,777 trees which were coming in the alignment of Outer Ring Road Project were removed after obtaining the due permissions of the Designated authority under AP Water, Land and Tree Act, 2002.

b) Translocation of trees is not followed because many of the trees are commonly grown trees like Babul, Grafted, Mango trees, Guava trees, Neem and Teak trees etc., Translocation of species is resorted with regard to the trees which are planted by VVIPs,

trees which are becoming extinct or rare trees like Adansonia digitata (Indian Boabab tree) aged Ficus bengalensis (Marri) or Ficus religiosa (Ravi) trees.

c) Under AP Water, Land and Trees act, 2002 for every tree cut two plants are to be planted in addition to the payment of Rs.25.00 per tree being felled as felling charges. This is being done. In addition 30,000 trees are being planted during 2012-13 in the open spaces for ORR Phase-I from Gachibowli to Shamshabad.

## WELFARE BOARDS FOR WORKERS

LCQ No.6633 (22)

Sarvasri M.V.S.Sarma, K.S. Lakshmana Rao and Balasubramanyam Vitapu, MLCs

Will the Minister for Labour, Employment, Training & Factories be pleased to state:

a) Whether the Government is contemplating to establish Labour Welfare Board for each sector of the unorganized workers on the lines of the Board constituted for the welfare of Building Construction Workers; and

b) If so, the details thereof?

ANSWER

HON'BLE MINISTER FOR LABOUR, EMPLOYMENT, TRAINING & FACTORIES: (SRI DANAM NAGENDER)

a) Yes Sir.

b) Government of India brought the Unorganized Workers' Social Security Act, 2008 to provide for the social security and welfare of unorganized workers. Section 6 of the Act provides that every State Government shall constitute a State Board to exercise the powers conferred on and to perform the functions assigned to it under the Act. Section 14 of the Act provides powers to the State Government to make rules to carryout the Provisions of the Act. Accordingly, the State Government framed A.P. Unorganized Workers' Social Security Rules, 2012 vide GO Ms. No. 20, Labour Employment Training & Factories (Lab IV) Department dated: 17.02.2012. Further the State Government, under Section 6 of the Act and Rule 3 of the Rules, constituted Andhra Pradesh State Social Security Board vide G.O.Ms. No. 68, Labour Employment Training & Factories (Lab.IV) Department, dated 05.07.2012.

## CANCELLATION OF LAND ALLOTMENTS

LCQ No.6482 (23)

Sarvasri K.R. Amos, Kompally Yadava Reddy, MLCs

Will the Minister for Major Industries be pleased to state:

a) Whether the APIIC has taken possession of thousands of acres of assigned and DKT lands in Vizianagaram, Srikakulam, Visakhapatnam, Krishna and Guntur Districts between 1.4.2000 and 31.3.2010;

b) If so, the extent of land, allotted there from for establishing the industries and the number of industries established along with the number of persons employed; and

c) Whether there is any proposal to take over the unused land and return the same to the original assignees?

ANSWER

HON'BLE MINISTER FOR MAJOR INDUSTRIES, SUGAR, COMMERCE & EXPORT PROMOTION: (DR J. GEETHA REDDY)

a) Sir, APIIC has taken possession of 1,136.70 acres of the assigned / DKT lands in these five districts.

b) The extent of 1,136.70 acres of DKT/ assigned land along with Government lands of 12,186 acres and patta lands of 11,205 acres totaling 24,500 acres have been used for development of Industrial Parks/ Estates by Andhra Pradesh Industrial Infrastructure Corporation.

Of the developed land, a total of 13,584 acres has been allotted to 4,173 units. 60,304 persons have been provided employment till now.

c) The small extent of DKT/ assigned lands are scattered across the Industrial Parks and any vacant plots are earmarked for future industrial use. There are no such proposals to return the lands to the original assignees since the DKT/ assigned lands are being put to the use for which it was taken back i.e. Industrial Park Purposes.

## MINOR IRRIGATION PROJECTS IN NALGONDA DISTRICT

LCQ No.6687 (24)

Sri Cherupally Seetha Ramulu, MLC

Will the Minister for Minor Irrigation, Lift Irrigation be pleased to state:

a) Whether it is a fact that there is abnormal delay in completion of Minor Irrigation projects at Dharmareddy Pally, Pillaipally, Buniyadgani canal works in Nalgonda District;

b) If so, the reasons therefor and the time by which they will be completed; and

c) the details of amount sanctioned and spent on the said projects so far, and the amount required to complete the same?

ANSWER

HON'BLE MINISTER FOR MINOR IRRIGATION, APSIDC, LIFT IRRIGATION, WALAMTARI & GWD: (SRI T.G. VENKATESH)

a) Yes Sir.

b) The projects are getting delayed due to land acquisition problem. The projects can be completed in one year from the date of acquiring the lands.

c) The details of amounts sanctioned are furnished herewith;

| Sl No | Name of the Scheme | Amount Sanctioned (Rs. In lakh) | Amount Spent (Rs. in lakh) | Amount required (Rs. in lakh) |
|---|---|---|---|---|
| 1. | Extension of Dharmareddy Pally Canal | 302.35 | 296.757 | 229.69 |
| 2. | Remodelling and Widening of Dharmareddy Pally Canal | 328.80 | 288.32 | 140.00 |
| 3. | Pillaipalli Canal | 2358.50 | 1721.69 | 1486.69 |
| 4. | Bhuniyadigani Canal Phase-I | 523.00 | 218.68 | 1075.24 |
| 5. | Bhuniyadigani Canal Phase-II | 930.00 | 785.78 | 629.01 |

## PLUNGE POOL AT SRISAILAM DAM SPILL WAY

LCQ No.6553 (25)

Sarvasri Mohammad Jani, Kanukula Janardhan Reddy and Kandula Lakshmi Durgesh Prasad, MLCs

Will the Minister for Major Irrigation and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that a huge plunge pool has been created just in front of Srisailam Dam Spillway?

b) Whether it is also a fact that it may caue a severe damage to the dam and

c) If so, the safety measures taken in this regard?

ANSWER

HON'BLE MINISTER FOR MAJOR & MEDIUM IRRIGATION: (SRI P. SUDARSHAN REDDY)

a) Yes Sir. A Plunge pool on the downstream side of the Srisailam dam has been formed due to the impingement of the Trajectory Jet.

b) No Sir. The plunge pool does not pose threat to the Dam.

c) Regularly Dam Safety Review Panel visits the Dam. The National Institute of Oceanography, Goa has carried out detailed studies of the Plunge Pool recently and submitted their draft report. Further safety measures, if required, will be taken up after the study & analysis of the report and recommendations by the experts.

## WELFARE OF HOME GUARDS

LCQ No.6601 (26)

Sri Naradasu Laxman Rao, MLC

Will the Minister for Home be pleased to state:

a) Whether it is a fact that the V.S.K. Koumudi Committee constituted to study the wages, duties and welfare of the home guards, has submitted its report to the Government;

b) Whether it is also a fact that the said report is pending implementation; and

c) If so, the time by which it will be implemented?

ANSWER

HON'BLE MINISTER FOR HOME: (SMT P. SABITA)

a) Yes Sir.

b) (I) Recommendations in the Sri V.S.K. Kaumudi Committee Report pertaining to the recruitment and disciplinary aspects of the Home Guards have already been implemented vide Chief Office Circular Memo No. 167/HGs-Estt-/I/2012, dt: 15.2.2012.

(II) Proposal pertaining to the increase in various allowances such as Duty Allowance, Parade Allowance, Conveyance Allowance etc, are presently being processed by the Government.

c) Proposal pertaining to the increase in various allowances such as Duty Allowance, Parade Allowance, Conveyance Allowance etc is under examination at Government level.

## PENSION SCHEME FOR CONSTRUCTION WORKERS

LCQ No.6501 (27)

Sarvasri Kandula Lakshmi Durgesh Prasad and Gundumala Thippe Swamy, MLCs.

Will the Minister for Labour, Employment, Training, Factories and Boilers Department be pleased to state:

a) Whether it is a fact that "Swavalambhana Pension Scheme and the New Pension Scheme light" are being implemented for the construction workers in the State;

b) If so, the progress is implementing the same

c) Whether it is a fact that eligible construction workers have not received their identity cards in several Districts in the State; and

d) If so, the steps to be taken in the matter?

ANSWER

HON'BLE MINISTER FOR LABOUR, EMPLOYMENT, TRAINING, FACTORIES AND BOILERS DEPARTMENT: (SRI DANAM NAGENDER)

a) Yes Sir,

b) 1,04,701 workers have been enrolled in Visakhapatnam, Warangal and Chittoor Districts. The enrolment in remaining Districts is under process.

c) No, Sir. Out of 15.40 lakhs registered workers Identity Cards have been issued to 12.38 lakh workers.

d) The issuing of Identity Cards to balance workers is in process.

## POLAVARAM PROJECT AS NATIONAL PROJECT

LCQ No.6661 (28)

Sarvasri Nimmakayala China Rajappa, Boddu Bhaskara Rama Rao and Dadi Veerabhadra Rao, MLCs.

Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

a) The clearances obtained and problems to be resolved for declaration of Polavaram Project as National Project.

b) Whether Contractors, who quoted 12% less in 2011 tenders for Earth-cum-Rockfill Dam, Spilway, etc, have quoted only 2% less in 2012 tenders causing a loss of Rs.600 Crores to the exchequer; and

c) the reasons for rejecting other tenders in 2012

ANSWER

HON'BLE MINISTER FOR IRRIGATION AND COMMAND AREA DEVELOPMENT
(SRI P. SUDARSHAN REDDY)

a) Proposals for considering Indira Sagar Polavaram Project as National project have been submitted to the Government and is under consideration.

b) No sir,

c) The tenders are still under examination.

## TRAFFIC PROBLEM DUE TO DAMAGED ROADS

LCQ No.6585 (29)

Sri Ponguleti Sudhakar Reddy, MLC

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether it is a fact that the due to recent heavy rains and also indiscrimate cutting of the roads, several important roads have been damaged very badly in Hyderabad;

b) Whether it is also a fact that the bad condition of roads is resulting in traffic problem in Hyderabad; and

c) If so, the action taken in this regard?

ANSWER

HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT: (SRI M. MAHEEDHAR REDDY)

a) Yes Sir,

b) Partly correct sir,
In addition to damaged and narrow roads at some stretches, the enormous increase in number of vehicles plying on the roads mainly contributes to traffic problem in Hyderabad.

c) (i) During the rainy season pot hole filling and patch works are being taken up on daily basis with-in-house resources. Till now the pot holes are attended by using 1570 cum of BT mix.

(ii) In view of COP-11, 125 km of roads are taken up for improvement by providing BT renewal coat by GHMC, R&B and NHAI Departments with an amount of Rs.60.00 Crores by GHMC, Rs.30.00 Crores by R&B and by NHAI.

(iii) 109 Water Stagnation points are attended in last year by providing kerb inlets, catch pits and Storm water drains to minimize the problem. This year 58 Water Stagnations are attended.

(iv) The guidelines are formulated for road cutting and road restorations as multiplicity of agencies both Government and Private are applying for road cutting permissions.

(v) Ban on road cutting is imposed during Monsoon season.

(vi) In order to curb frequent road cuts by the agencies, GHMC has made efforts to form consortium of all the operations to lay jointly underground cables through ducts permitted by GHMC. Permission for Pilot Project is given from Basheerbagh to Assembly and Assembly to Sanathnagar. The ducting work will be commenced after Monsoon.

vii) Remodeling and improvement of Storm water drain is being taken up by GHMC as per the recommendations of M/s. Kirloskar Consultants.

## MERCHANT POWER PLANTS

LCQ No.6649 (30)

Sarvasri Dadi Veerabhadra Rao, Potla Nageswar Rao and Yelamanchili Venkata Babu Rajendra Prasad, MLCs

Will the Chief Minister be pleased to state:

a) the number of power plants proposed by the GENCO

b) the quantum of loan raised for them and the list of properties mortgaged to the Banks and Governments contribution for the purpose; and

c) the details of 100% or partial Merchant Power Plants in the State?

ANSWER

MINISTER FOR INFORMATION, TECHNOLOGY & COMMUNICATION (SRI PONNALA LAKSHMAIAH) – DEPUTIZING FOR THE CHIEF MINISTER:

a) APGENCO has proposed 7 projects for addition of 6660 MW capacity during XII Plan.

b) APGENCO will meet the funding requirements of the proposed projects with 80:20 debt: equity ratio. So far no loan has been raised and hence, mortgage of property for these projects does not arise. Equity support will be provided by the State Government.

c) the details are as follows;

STATEMENT AS REFERRED TO IN PART ( C ) OF THE LCQ NO.6649 ( STARRED )

| Sl. No. | Name of the Power Producer | Capacity (MW) | Name of the District where plant is located |
|---|---|---|---|
| 1 | GMR Barge Mounted Project | 220 | East Godavari |
| 2 | Lanco Kondapally, Stage-2 (1x370 MW) | 370 | Krishna |
| 3 | East Coast Energy Pvt. ltd., (2x660 MW) | 1320 | Srikakulam |
| 4 | Alfa Infraprop Pvt. ltd., (2x660 MW) | 1320 | Vijayanagaram |
| 5 | Simhapuri Energy Pvt. ltd., (4x150 MW) | 600 | Nellore |
| 6 | Meenakshi Energy Pvt. Ltd.,<br>(Phase-1 2x150 MW) (Pase-2 2x350 MW)<br>(Phase-3 2x660 MW) | 2320 | Nellore |

| | | | |
|---|---|---|---|
| 7 | Thermal Powertech Pvt. ltd.<br>(Phase-I 1x660 MW) (Pase-II 2x660 MW) | 1980 | Nellore |
| 8 | Nelcast Energy Corporation Limited<br>(2x660) (Taken over by NCC) | 1320 | Nellore |
| 9 | Krishnapatnam Power Corporation Limited (Navayuga)<br>(Phase-I-1x660 MW)(Phase-1-2x660 MW) | 1980 | Nellore |
| 10 | Kineta Power Pvt. Ltd.<br>(Phase-I-1x660 MW)(Phase-II-2x660 MW) | 1980 | Nellore |
| 11 | Navabharat Energy India Ltd. (2x150 MW) | 300 | Khammam |
| 12 | LVS Power Ltd. | 55 | Visakhapatnam |
| 13 | GMR Energy ltd., (2x370 MW) | 740 | Rajahmundry |
| 14 | Samalkot Power Limited | 2400 | East Godavari |
| 15 | RVK Energy Ltd., | 436 | East Godavari |
| 16 | RVK Energy Ltd. | 35 | East Godavari |
| 17 | Lanco Kondapally Stage-3 (2x370 MW) | 740 | Krishna |
| 18 | Sriba Industries Ltd. | 30 | Krishna |
| 19 | Hinduja National Power Corporation Ltd., (2x520 MW) | 1040 | Vizag |

-INTERRUPTION-

MR CHAIRMAN: Now, Item No. II of the Agenda.

**CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE**

**STATEMENT UNDER RULE-70 NO.194 GIVEN NOTICE BY SRI DADI VEERABHADRA RAO, MLC AND OTHERS REGARDING ESTABLISHMENT OF SECOND MAJOR PORT IN ANDHRA PRADESH**

Ministry of Shipping, Govt. of India decided to set up second major port in A.P. The A.P Govt. proposed three locations after due consideration at (1) Ramayyapatnam, Prakasham District, (2) Nakkapally, Visakhapatnam District and (3) Dugarajapatnam of SPSR Nellore District for setting up of second major port in one of these locations.

A Technical Committee was constituted by Ministry of Shipping, Govt. of India on 17.10.2011 who visited the above three locations for a detailed study. The members of the Committee are;

1. Commodore K.Subramaniam, CMD, Cochin Shipyard Ltd.,
2. Sri G.J.Rao, Chairman, Paradip Port Trust
3. Sri B.Poiyaamozhi, Devpt. Advisor (P), M/o Shipping - Convener
4. Sri D.S.R.Satya Prakash, Senior Hydrographic Surveyor, MPSO
5. Chief Engineer, Visakhapatnam Port Trust

The Technical Committee visited Visakhapatnam and held discussions with the stakeholders on 6.12.2011 and later visited Gangavaram Port and Nakkapalli location on 7.12.2011. The Technical Committee visited Krishnapatnam Port and Durgarajapatnam site on 6.1.2012 and Ramayyapatnam on 7.1.2012.

After studying the Technical Committee report and after taking into consideration further developments, the advantages and other related issues are as follows:

| **NAKKAPLLI:** | **RAMAYYAPATNAM** | **DUGARAJAPATNAM:** |
|---|---|---|
| **Advantages:**<br>The advantages are deep natural draft 10 m at 900 m and 20 m at 4.5 km), Not coming under any exclusive limits of another operating port. Possibility of getting 4.0 million tones of M/s. Anrak Aluminimum Ltd and Located within PCPIR area. | **Advantages:**<br>Prakasam District has mineral resources like granites, agricultural horticultural products etc., which can be exported. Absence of operational port in Prakasam District LA & RR cost is low | **Advantages :**<br>Low R&R cost (164 nos. of households with population of 518) |
| **Issues:**<br>Navy's objection as security hazard to the NAOB, High R&R costs considering affected families of 7230. Land acquisition cost of around 3300 Acres of fertile land. Have to compete for | **Issues:**<br>Under the extended exclusive limits of northern side of Krishnapatnam Port. | **Issues:**<br>The Dugarajapatnam fails in the original 30 Kms exclusive limits of sought side of Krishnapatnam Port. Ministry of Environment and Forests is taking up |

| | | |
|---|---|---|
| cargo with two operating ports namely Visakhapatnam and Gangavaram | | Wetland Development Project in Pulicat Lake and they plan to open the sea mouth, North of proposed location in the year 2013.<br>Back-up area behind the Dugarajapatnam location is not contiguous one.<br>Land located within Pulicat Lake limits.<br>The length of Navigation Channel and capital dredging is expected to be more at this location.<br>Possible security threat to SDSC-SHAR at Sriharikota.<br>Presence of mangrove to an extent of 949 acres.<br>High External Infrastructure cost. |

A meeting was conducted by Minister (I&I) on 30.07.2012 at Visakhapatnam with Eastern Naval Command, Visakhapatnam in connection with the clarifications on the objections by Navy on 2$^{nd}$ Major port in Visakhapatnam District. Naval authorities have informed that if the port is awarded at Nakkapalli, the entire coast from Visakhapatnam Port up to Nakkapalli will be flooded with many merchant ships, OSV Vessels, Tugs and fishing boats etc., causing a serious security hazard for the operation of NAOB..

Subsequently, the Naval authorities have informed that the Ministry of Defence stand on the issue has been that all future requests for development activity in an around this strategic Naval Base be considered only after necessary clearance from security angle from the Ministry of Defence are obtained.

Consequent to the above a meeting has been convened on 22.08.2012 by the Secretary, Ministry of Shipping, Govt. of India to review the progress of development of Second Major Port in Andhra Pradesh with the officials of State Govt., Department of Space, ISRO, Navy & Dept. of Shipping, Chairman, Visakhapatnam port Trust.

Director, Dept. of Space expressed their Department's reservations on Dugarajapatnam location considering the security threat to SDSC, SHAR as the location is within the launch pad's danger zone and informed that their department had sent a letter to Ministry of Shipping 18.04.2012 in this matter. The representative of Navy also expressed their reservation towards Nakkapalli location.

The Secretary, Ministry of Shipping, GOI requested the State Govt. to take a decision on the suitable location among the three locations within a week.

Under the above circumstances and after detailed examination of the proposal the Hon'ble Chief Minister has addressed a letter to the Union Minister for Shipping, New Delhi, informing that the report of the Technical Committee has been studied and in view of various environmental issues, proximity to SHAR, Sriharikota for Dugarajapatnam location in SPSR Nellore District and objections from Indian Navy for Nakkapalli location in Visakhapatnam District, the Govt. of India have been requested to set up the New Major-Port-Cum-Ship building yard in Ramayyapatnam in Prakasham District.

---INTERRUPTION---

MR CHAIRMAN: Now, Item No. III of the Agenda.

## 4. PAPERS LAID

1. A copy in each of the Audit Reports on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the years 2005-2006; 2006-2007; 2007-2008 and 2008-2009, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with the reasons for delay.

2. A copy in each of the Annual Audit Reports along with Audited Annual Accounts of the Tirupati Urban Development Authority for the years 2007-08 and 2008-09, as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975, along with the reasons for delay.

3. A copy of the Thirty Fourth Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2010-2011, as required under Section 619-A of the Companies Act, 1956.

4. a copy of the 24th Annual Report of the Andhra Pradesh Technology Services Limited for the year 2009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with the reasons for delay.

5. సాధారణ చర్చ.

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జెల్లీ విల్సన్, చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు, యం.వి.యస్ శర్మ, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, పోట్ల నాగేశ్వరరావు, కపిలవాయి దిలీప్‌కుమార్, విటపు బాలసుబ్రహ్మణ్యం, బోడకుంటి వెంకటేశ్వర్లు, పి.జె.చంద్రశేఖర్ రావు తదితర ప్రతిపక్ష సభ్యులందరూ వారి వారి స్థానాలలో లేచి నిలబడి ఎఫ్.డి.ఐని తిరస్కరిస్తూ తీర్మానం చేయాలని నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

(''పెంచిన డీజల్ ధరలను తగ్గించాలి'', '' సిలిండర్ల మీద పరిమితిని ఎత్తివేయాలి'', ''చిల్లర వ్యాపారంలో విదేశీ పెట్టుబడులను ఎత్తివేయాలి'' అని ప్రతిపక్ష సభ్యులందరూ నినాదాలు చేయసాగారు)

MR. CHAIRMAN: Now, Leader of the House wants to address….The Leader of House on legs….please sit down….

శ్రీ సి.రామచంద్రయ్య ః తెలుగుదేశం పార్టీ తప్ప మిగిలిన పార్టీలకు జాతీయ స్థాయిలో నాయకులు ఉన్నారు. 1991 సంవత్సరంలో జాతీయ స్థాయిలో స్టేట్ కంట్రోల్ ఎకానమీ నుంచి కేపిటల్ కంట్రోల్ ఎకానమీకి మనం వచ్చేశాము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః రాజ్యాంగాన్ని సవరించారా? ఏమిటి?

శ్రీ సి.రామచంద్రయ్య (అసెంబ్లీ) ః నేను చెప్పేది వినండి. ప్రతి ఒక్క దానికి మీరు అడ్డుపడితే ఎలా? మీ పార్టీకి అభిప్రాయాలు ఉంటాయి. అన్ని పార్టీలకు అభిప్రాయాలుంటాయి. మెజారిటీ ఉన్నా కూడా మైనారిటీ అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకొని దాని ప్రభావం ఎంతవరకు ఉంటుందో చూడాలి. ఇప్పుడు మీరు ఆ ట్రాన్స్‌ఫార్మేషన్ ఆఫ్ ఎకానమీలో తీసుకోవాల్సిన మెజర్స్ అన్నీ తీసుకుంటున్నారు. ఈ స్టేజ్‌లో మీరు అడ్డుపడితే అటు, ఇటు కాకుండా పోయేటటువంటి ప్రమాదం ఉంది. ఎకనమిక్ క్రైసిస్ వచ్చేటటువంటి ప్రమాదం ఉంది.

శ్రీ ఎం.వి. ఎస్.శర్మ ః మేము అడ్డుపడ్డాము కాబట్టే ఎకనామిక్ క్రైసిస్ మన దేశానికి రాలేదు. మేము అడ్డుపడకపోయి ఉంటే ఎకనామిక్ క్రైసిస్ ఎప్పుడో వచ్చేది. బ్యాంకులు డీ నేషనలైజేషన్ కాకుండా ఆపాము.

(అంతరాయం)

SRI M.V.S.SARMA: (without mike). … (addressing Sri C. Ramachandraiah) You have to tell the facts before the House….

శ్రీ సి.రామచంద్రయ్య ః నేను చెప్పిన తరువాత చెప్పండి.

(సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జెల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు, యం.వి.యస్ శర్మ, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, పోట్ల నాగేశ్వరరావు, కపిలవాయి దిలీప్‌కుమార్, విటపు బాలసుబ్రహ్మణ్యం, బోడకుంటి వెంకటేశ్వర్లు,

పి.జె.చంద్రశేఖర్ రావు, పొగాకు యాదగిరి తదితర ప్రతిపక్ష సభ్యులందరూ వారి స్థానాలలో లేచి నిలబడి ''పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి'' అని నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

(ముందుగా ప్రతిపక్షసభ్యులు శ్రీ పొగాకు యాదగిరి, శ్రీమతి నన్నపనేని రాజకుమారిలు ''పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలని'' నినదిస్తూ వెల్‌వద్దకు వచ్చి కూర్చున్నారు. తదుపరి వారితోబాటు ఇతర ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, జెల్లీ విల్సన్, చేరుపల్లి సీతారాములు, నారదాసు లక్ష్మణరావు, యం.వి.యస్ శర్మ, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, కపిలవాయి దిలీప్‌కుమార్, విటపు బాలసుబ్రహ్మణ్యం, బోడకుంటి వెంకటేశ్వర్లు, పి.జె.చంద్రశేఖర్ రావు తదితర ప్రతిపక్ష సభ్యులందరూ కూడా వెల్ వద్ద కూర్చుని ''పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి'' అని నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

శ్రీ దానం నాగేందర్ : అధ్యక్షా, మీరు గత ఒక గంట నుండి అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లందరి అభిప్రాయాలను అడిగారు. వారి అభిప్రాయాలు వాళ్ళు కూడా చెప్పారు. రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ఎకనామిక్ క్రైసిస్ రాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇది పెద్దల సభ అంటే బయట చాలా గౌరవం ఉంది. ఆ గౌరవాన్ని కించపరచవద్దని సభ్యులను అభ్యర్థిస్తున్నాను. పెద్దల సభలో ప్రజా సమస్యలపై చర్చలు జరుగుతున్నాయి.

(అంతరాయం)

ఉ. 11.50

(అంతరాయం కొనసాగింపు)

(ప్రతిపక్ష సభ్యులు వెల్ వద్ద కూర్చుని "పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి. ప్రతిపక్షాల మీద దౌర్జన్యం నశించాలి, విదేశీ పెట్టుబడులను వెంటనే ఉపసంహరించాలి" అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ సి. రామచంద్రయ్య : అయ్యా! నాకు రెండు నిముషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. తరువాత మీ అభిప్రాయాలను మీరు చెపుదురుగాని...

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి...

శ్రీ సి. రామచంద్రయ్య ః మీరు అసెంబ్లీలో, కౌన్సిల్‌లో సమావేశాలు జరిగే రోజులను ఎక్స్‌టెండ్ చేయమంటారు కానీ, ప్రస్తుతం ఉండే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖరరావు – " పెంచిన డీజిల్ ధరలను తగ్గించాలి" అనగా మిగిలిన ప్రతిపక్ష సభ్యులు 'తగ్గించాలి' అంటూ నినాదాలు చేయసాగారు.

("సిలెండర్లపై పరిమితిని – రద్దు చేయాలి అంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ సి. రామచంద్రయ్య ః మేజర్ పొలిటికల్ పార్టీ తెలుగు దేశం. మేము కాంట్రవర్సీగా పోదలచుకోలేదు...

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః చిల్లర వ్యాపారాల విదేశీ పెట్టుబడులను ఎత్తి వేయాలి, సిలెండర్లపై పరిమితిని ఎత్తివేయాలి, ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి, నిజాయితీ కోల్పోయిన ప్రభుత్వం రాజీనామా చేయాలి....

(తీవ్ర అంతరాయం)

శ్రీ సి. రామచంద్రయ్య ః అయ్యా! మీ పార్టీ వాళ్ళను ఇదంతా ఢిల్లీలో అరవమనండి. ఇక్కడ అరిస్తే ప్రయోజనం ఏమి ఉంటుంది?

(అంతరాయం)

MR.CHAIRMAN: Now, the House adjourned for half-an-hour.

(Then the House adjourned at 11.51 a.m. for half-an-hour)

***మ. 12.30***

THE HOUSE REASSEMBLED AT 12.37 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

( సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్.శర్మ పెంచిన డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలంటూ, వెల్ దగ్గరకు వచ్చి కూర్చున్నారు.)

MR. CHAIRMAN: (On his legs, addressing all the Hon'ble Members of Opposition Parties) Please take your seats. M.V.S Sarma Garu, please go back to your seat. Pogaku Yadagiri, please take your seat…

M.V.S SARMA: Sir, today it is a very sad day.

( సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, వై.వి.బి.రాజేంద్రప్రసాద్, జెల్లి విల్సన్, పి.జె.చంద్రశేఖర్ రావు, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, బి.వెంకటేశ్వర్లు, పొగాకు యాదగిరి తదితరులు వెల్ దగ్గరకు వచ్చి "పెంచిన డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని" నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి, దయచేసి కూర్చోండి.

(ఆ సమయంలో నిలబడివున్న గౌరవ ఛైర్మన్, నినాదాలు చేస్తున్న సభ్యులకు నమస్కారం చేస్తూ, దయచేసి కూర్చోండి అని అన్నారు)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: మేమే మీకు నమస్కారం పెడుతున్నాము సార్.
MR CHAIRMAN: Please go back to your seats. This is very bad.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: కూర్చోండి. ఇదేమైనా షౌటింగ్‌లు, స్లోగన్లు చేసే స్థలమా? ఇది ఒక సభ, శాసన పరిషత్. ఇది షౌటింగ్ స్లోగన్‌ల పబ్లిక్ ప్లేస్ కాదు. వినండి. We have had long discussions twice. I allowed also, They have gone on tape and record also. గవర్నమెంట్ కన్నా ముందు మీ అభిప్రాయాలను చెప్పారు. బందును గురించి మాట్లాడారు. ఎవరూ డిఫర్ కాలేదు? మీ అభిప్రాయాన్ని చెప్పారు. మీ స్లోగన్లు, షౌటింగు సభలో కాదు, బయట చూపాలి. ఇక్కడ అందరూ మీ అభిప్రాయాన్ని ఒప్పుకుంటున్నారు, ఎవరూ కూడా dis-agree కాలేదు. ఆ అంశం మా పరిధిలో లేదని వారు (ప్రభుత్వం) చెప్పడం జరిగింది. Slogans, shouting, disruption of the proceedings without any reason, we are making mockery of democracy. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేయవద్దని, for the first time I stood upon my legs in this August House. నేను మొట్టమొదటి సారిగా లేచి నమస్కారం పెట్టాను, ఎందుకు, the power situation in the state is very bad. అత్యవసర పరిస్థితి ఉంది, మాట్లాడాలి అని మీరు అన్నప్పుడు, Government agreed, they have come with a policy note. ప్రశ్నోత్తరాలను కూడా పక్కన పెట్టి వారు చర్చించడానికి ఒప్పుకున్నారు. అది కూడా ప్రజల సమస్యే.

అందువల్ల There must be a reason, without reason resort అయితే this type of democracy is not at all good.

12.40pm

ప్రతిపక్షంలో వున్న మీరు ముందుగా ప్రజాస్వామ్యాన్ని ఎంకరేజ్ చేయాలి. ప్రజాస్వామ్యం లేకుంటే ప్రతిపక్షం లేదు, ప్రెస్ కూడా లేదు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకుంటేనే ప్రతిపక్షం ఉంటుంది, ప్రెస్ ఉంటుంది. తర్వాతే స్టేట్ అండ్ ఎగ్జిక్యూటివ్. ఇవన్నీ నేను చెప్పనవసరం లేదు. I am very liberal also. I am pressing the government. Many a time the government has come to my rescue and to your rescue also. This House, yesterday exhibited wisdom and experience on very complicated issues. ఎంతో complicated issues ను సాల్వ్ చేసుకున్నాం with the co-operation of the Opposition. I have also solved the problems with the help of the government. దాన్ని నిలబెట్టుకోవాలనే తాపత్రయం తప్ప మిమ్మల్నెవరినీ కించపరచాలని కాదు, మీ పాలసీకి వ్యతిరేకమని కాదు. రెండు గంటలు ప్రొటెస్ట్ చేశారు, అన్ని విధాలుగా వచ్చింది. తర్వాతైనా పవర్ పరిస్థితి మీద మాట్లాడుకుందామనేది గవర్నమెంటు ఉద్దేశ్యం, తర్వాత మీ ఇష్టం . దేనికైనా రీజన్ ఉంటుంది. ఈ బంద్ పిలుపుకు సంబంధించినటువంటి అభిప్రాయం ఏదైతే వుందో that has gone in a full length to the people of this State atleast. అదంతా వెళ్లింది, అందరికీ పంపించడం జరిగింది. తర్వాత మనం ఏదైనా మాట్లాడుకుంటే నిశబ్దంగా మాట్లాడుకుందాం. లీడర్ ఆఫ్ ది హౌస్ ఉన్నారు, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వున్నారు, ఫైనాన్స్ మినిష్టర్ గారున్నారు, ఫ్లోర్ లీడర్స్ వున్నారు, సీనియర్ లీడర్స్ వున్నారు. మీరందరూ మాట్లాడితే ప్రెస్ వాళ్లు కూడా వింటారు. మీ అభిప్రాయాలు గవర్నమెంట్ దృష్టికి వెళ్లాలి, మీ అభిప్రాయాలు గవర్నమెంటు దృష్టికి వెళితేనే కదా సమస్య పరిష్కారం అయ్యేది ! ఇక్కడ మాట్లాడిన విషయాన్ని ప్రజలు కూడా అప్రిషియేట్ చేస్తారు, because this House consisted experienced people. The wisdom of this House is more than anything else. ఆ హుందాతనాన్ని, ఆ ఎలివేషన్‌ను ప్రోత్సహించాలన్నదే నా తాపత్రయం తప్ప ఇంకేమీ లేదు.

(ఈ దశలో వెల్‌లో వున్న సభ్యులు శ్రీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ .. "సెంట్రల్ గవర్నమెంటు మైనారిటీలో పడిపోయింది, ఈ దేశ ప్రజలను విదేశాలకు అమ్మేస్తున్నారు, విదేశాలకు తాకట్టుపెడుతున్నా"రని అన్నారు.)

MR. CHAIRMAN: That is not a point here. This is bad.

శ్రీ సి. రామచంద్రయ్య: Sir, I appeal to all the Members not to abdicate our responsibility to the people. మనమంతా ఒక బాధ్యతతో ఇక్కడికి వచ్చాం . మీరంటే మాకు గౌరవం వుంది. క్వశ్చన్ అవర్‌లో గవర్నమెంటును, ఆఫీసర్స్‌ను నిలబెట్టి అడిగే అవకాశాన్ని మీరు పోగొట్టుకుంటున్నారు. మొత్తం సమాచారాన్ని రాబట్టి ప్రజలకు పంపించే అవకాశాన్ని మీరు పోగొట్టుకుంటున్నారు. ఎక్కడ యాక్ట్ చేయాలో అక్కడ యాక్ట్ చేయడం లేదు మీరు. ప్రతి పార్టీకి

నేషనల్ లెవెల్‌లో లీడర్స్ ఉన్నారు. They have seized of the matter. ఈ దినం తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎక్కువ మంది వున్నారు. మీకందరికీ చంద్రబాబు నాయుడు గారి నోట్లోంచి వచ్చిన words చెప్పనా ? He said… I am the champion of the reforms, I am the pioneer of the reforms అని చెప్పారు. ఆ రీఫార్మ్స్ ఇవే. ఆ దినం ఒకటి, ఈ దినం ఒకటి కాదు. ఆ రీఫార్మ్స్ ఏవైతే వున్నాయో అవే ఈరోజు జరుగుతున్నాయి. కాబట్టి అధికారంలో ఉన్నపుడు ఒక రకంగా, అపోజిషన్‌లో ఉన్నపుడు మరొక రకంగా చెప్పడం మంచిది కాదు. చర్చించడానికి ఈరోజు చాలా అంశాలున్నాయి. పవర్ క్రైసిస్ వుంది. రైతాంగం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ దినం ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వడానికి అవకాశం లేకుండా పోయింది. కాబట్టి అటువంటి అంశాల మీద చర్చించి, ప్రభుత్వం ఒక సొల్యూషన్ arrive అయ్యే అవకాశాన్ని తీసుకోకుండా ఈ విధంగా చేయడం కరెక్ట్ కాదు. కాబట్టి దయచేసి అటువంటివి వదలేయండి. మీకు బాధ్యత వుంది, మాకూ బాధ్యత వుంది. మనందరమూ ఎలెక్టెడ్ పర్సన్స్.

(ఈ దశలో వెల్‌లో నిలబడి వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ .. రామచంద్రయ్య గారు పార్టీ మారారు సార్.. అని అన్నారు.)

మేము మారినా మీ(తెలుగుదేశం) పాలసీలు మారలేదు. మీ పాలసీలతో డిఫర్ అయి వచ్చాం . రెండు సంవత్సరాల పదవీ కాలం వున్న రాజ్యసభకు రాజీనామా చేసి వచ్చాను నేను. నీతివంతంగా వచ్చాను. మీ పాలసీలతో డిఫర్ అయి వచ్చాను. ఇటువంటి డబుల్ స్టాండర్డ్స్ పెట్టుకోకండని చెబుతున్నాను. ప్రజలు హర్షించరని చెబుతున్నాను. ప్రజలు ఒప్పుకోరు. ఈరోజు మీకు సాకు ఇంప్రూవ్ కావడానికి ప్రయత్నం చేసుకోండి.

(రామచంద్రయ్య గారు సామాజిక న్యాయంపై డిఫర్ అయి వచ్చారని...వెల్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు అన్నారు.)

ఈ విధంగా హౌజ్‌ను డిస్టర్బ్ చేయడం అసెంబ్లీకి మంచిది కాదు, కౌన్సిల్‌కూ మంచిది కాదు. ఇక్కడ అందరూ సీనియర్ మెంబర్స్ వున్నారు. వాళ్ల అభిప్రాయాలు తెలిపారు, more than that what they are expecting? మీరు భారత్ బంద్ చేసుకున్నారు, మరి ఇక్కడికి వచ్చి బంద్ చేయడం ఏమిటి?

(తమ లీడర్‌కు మైకు ఇవ్వాలని వెల్‌లో వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు గౌరవ ఛైర్మన్‌ను ఈ సందర్భంగా కోరారు.)

Leader of the House గా నేను మాట్లాడుతుంటే వినే సహనం, ఓపిక మీకు లేదు. చాలా ముఖ్యమైన అంశాలున్నాయి. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేసిన అంశాలే ఇవి. బిజినెస్ అడ్వయిజరీ

కమిటీలో  కౌన్సిల్ మెంబర్స్ ఉన్నారు, power situation తోబాటు మిగతా అంశాలన్నీ వాళ్లు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేసినవే.  ఈరోజు రైతాంగం చాలా ఇబ్బందుల్లో వుంది.  మనకు బాధ్యత వుంది.  ఈరోజు రైతులు ఒక్క ఎకరానికి కూడా నీళ్లు పెట్టుకునే పరిస్థితి లేదు.  హౌస్‌ను డిస్టర్బ్ చేస్తే మీకొచ్చే అడ్వాంటేజి ఏమిటి? మీకొచ్చే లాభమేమిటి?  ఒకసారి ఆలోచించండి.  మీ అభిప్రాయాలన్నీ రికార్డులోకి వెళ్లాయి.  హౌస్‌ను నడవనీయండి. సమస్యను పరిష్కరించడానికి ఏమి  చేద్దామో ఆలోచించండి.  చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా వున్నాం .

MR.CHAIRMAN: I will allow discussion on power situation.  అవసరమనుకుంటే ఇప్పుడు పవర్ పరిస్థితి మీద డిస్కస్ చేద్దాం .  You discuss on power situation.

(ఈ దశలో వెల్‌లో వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు .. పెంచిన డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి .. అని గట్టిగా నినాదాలు చేశారు. )

మిస్టర్ ఛైర్మన్ః  Power situation మీద డిస్కస్ చేద్దామంటే చేద్దాం .  Ramachandraiah garu, please, agree with me.

(ప్రతిపక్ష నాయకునికి మైకు ఇవ్వాలని ఈ సందర్భంగా సభ్యులు శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గౌరవ ఛైర్మన్‌ను కోరారు.)

MR. CHAIRMAN:  No mike to anybody.  Now, the House is adjourned to meet again tomorrow at 10.00 a.m.

(The House, then adjourned at 12.48 p.m. to meet again tomorrow i.e. on 21.09.12 at 10.00 a.m.)

***